## క్లుప్తంగా

### ఫ్యాను గుర్తుకు ఓటేయాలి



ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

**గిద్దలూరు రూరల్:** ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పాములపల్లె గేటు సమీపం కొండ వీధి, నల్లబండ బజారు ముందు భాగం, పాములపల్లె రోడ్డు వీధుల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై మీ ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలపై ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, ముద్దర్ల శ్రీనివాసులు, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పూజలు చేస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి

**బేస్తవారిపేట:** స్థానిక నెహ్రూ బజార్‌లో జేసీఎస్ మండల కో ఆర్డినేటర్ టీవీఎస్‌పీ శర్మ గృహ ఆవరణలో దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి సోమవారం వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. కృష్ణమోహన్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్‌లు పాల్గొన్నారు.

### నేడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రాక

**యర్రగొండపాలెం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంగళవారం యర్రగొండపాలెంలో పర్యటించనున్నారని పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. వైష్ణవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన యాదవ సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి పాల్గొంటారని చెప్పారు.

# పశ్చిమ ప్రాంతాన్ని చంద్రగిరిలా అభివృద్ధి చేస్తా



కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి



చెవిరెడ్డి, అన్నా, కేపీ, జంకె, టీజేఆర్‌లను సత్కరిస్తున్న నాయకులు

- ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి
- కొనకనమిట్లలో అట్టహాసంగా ఆత్మీయ సదస్సు

**కొనకనమిట్ల/తర్లుపాడు:** జిల్లాలోని పశ్చిమ ప్రాంతాన్ని చంద్రగిరిలా అభివృద్ధి చేస్తానని ఒంగోలు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేర్కొన్నారు. కొనకనమిట్ల, తర్లుపాడులో సోమవారం మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు అధ్యక్షతన చెవిరెడ్డి భాస్కరరెడ్డి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెవిరెడ్డి మాట్లాడుతూ తనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేసేందుకు అవకాశం కల్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. తన 16 ఏళ్ల వయస్సులోనే వైఎస్ రాజారెడ్డితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రాజశేఖరరెడ్డి కుటుంబంతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలై ఇప్పటికీ జగనన్న సారథ్యంలో పని చేస్తున్నానని చెప్పారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో జగనన్న సింహలా సింగిల్‌గానే పోటీ చేస్తున్నాడని, అందరూ సంపూర్ణ మద్దతు ఇచ్చి మళ్లీ సీఎంగా జగనన్నను ఎన్నుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, టీజేఆర్ సుధాకర్‌బాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, వెన్నా హనుమారెడ్డి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. జగనన్న పాలనలో పూర్తిస్థాయిలో హామీలు అమలు చేశారని, 50 శాతం ఓట్లు పడితే మళ్లీ 175 సీట్లు మనవేనని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



తర్లుపాడు ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు

■ కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో నాయకులకు స్థానిక పార్టీ నాయకులు ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో భారీ గజమాల వేశారు. కదంతొక్కిన పార్టీ శ్రేణులకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అభివాదం చేస్తూ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, స్థానిక సర్పంచ్ శిగినం లక్ష్మీతిరుపతమ్మ కొండయ్య, మాజీ సర్పంచ్ పునుగోటి కొండారెడ్డి, అంజిరెడ్డి, జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శి మందలపు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి మంచికల కోటేశ్వరరావు, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి చిరుగూరి కోటేశ్వరరావు, జి.కరుణయ్య, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, వార్డు సంఘం కార్యదర్శి ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, కోనేటిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు కంకణాల రమేష్, గోనుగుంట్ల శ్రీనివాసులు, గర్రె శ్రీనివాసులు పాల్గొన్నారు.

■ తర్లుపాడులో ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జడ్పీటీసీ వెన్న ఇందిర, వైస్ ఎంపీపీలు పుణ్యవతమ్మ, కందుల సుజాత, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్దమస్తాన్, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మురారి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గజమాలతో పార్టీ నాయకులు సత్కరించారు.

# మనసున్న నేత..జగనన్న!

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

**దొనకొండ:** ప్రజల సమస్యలు తెలుసుకుని వారి అవసరాలకు అనుగుణంగా పని చేసే మనసున్న నేత ముఖ్యమంత్రి జగనన్న అని దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని పోలేపల్లి పంచాయతీ పరిధి రామిరెడ్డిపల్లి, పుచ్చకాయలపల్లి, ఎస్సీ కాలనీ, కంభంవారిపల్లి, కందులవారిపల్లి గ్రామాల్లో మన పోలేపల్లెకు మన శివన్న కార్యక్రమం సోమవారం జరిగింది. మహిళలు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డికి హారతులిచ్చి స్వాగతం పలికారు. పుచ్చకాయలపల్లిలో రామాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్య ఉన్నట్లు తమ దృష్టికి తెచ్చారని, నాలుగు రోజుల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. గుడి నిర్మాణానికి విరాళం ఇస్తామని చెప్పారు. బీసీ సోదరులు తమ కుటుంబం వారని, యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో నూటికి నూరు శాతం పూర్తి చేశారన్నారు. ఎన్ని కష్టాలు పడినా మా పేద ప్రజలను గుండెల్లో దాచుకున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని, వారికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి నెలా 1వ తేదీ ఉదయం 6 గంటలకే వలంటీర్ల ద్వారా పింఛన్లు అందజేస్తున్నారని, చంద్రబాబు పగతో అడ్డుకున్నారని మండిపడ్డారు. గడిచిన 59 నెలల్లో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధే అంజెండాతో ప్రజల వద్దకు వెళ్తున్నారని, అలాంటి వ్యక్తిని మళ్లీ మనం ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జిల్లా పరిషత్ నిధులతో గ్రామాలు అభివృద్ధి చేశామని, ఇంకా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని శివప్రసాదరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె పేరు పేరునా ప్రజలను కోరారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ యద్దనపూడి జాన్ ప్రకాష్, మాజీ సర్పంచ్ దేవేండ్ల వెంకట సుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, కందుల వెంకటేశ్వరరెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి, కోటిరెడ్డి, ముడమంచు బూషయ్య, మంగయ్య, పెద్ద బొర్రయ్య, పెసల చిన్న నారాయణరెడ్డి, రామిరెడ్డి, చిన్నప్పరెడ్డి, కొత్తం వెంకటరెడ్డి, యర్రంరెడ్డి శ్రీనివాసరెడ్డి, కంభం వెంకటరామిరెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల కొండలు, వెంకటేశ్వర్లు, ముడమంచు కృష్ణమూర్తి, కాలూరి రమణయ్య, ముజాయిద్, గుంటు ఇశ్రాయేల్, బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, తాటిగిరి మదన్, పిక్కిలి అంకయ్య, నాగరాజు, గుడిపాటి నాసరయ్య, మోడి బాలయ్య, మోషే, ముప్పా రమణయ్య పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీని గెలిపించాలి



బూచేపల్లిని సన్మానిస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలు

- సోషల్ మీడియా కార్యకర్తలకు బూచేపల్లి పిలుపు

**దర్శి:** సోషల్ మీడియా అంటే తుపాకీలోని బుల్లెట్ అని.. మీ పోస్టులు ప్రతిపక్షాల గుండెల్లో దూసుకెళ్లేలా ఉండాలని, కష్టపడి పని చేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక గణేష్ ఫంక్షన్ హాల్‌లో సోషల్ మీడియా కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. బూచేపల్లి కుటుంబానికి గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా అన్న బూచేపల్లి శివన్న ఉన్నాడని వెంటనే బూచేపల్లి ఇంటి తలుపు తట్టాలని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికులే వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా అని అన్నారు. ఫేక్ సర్వేలకు సరైన బుద్ధి చెప్పాలంటే మీరందరూ యాక్టివ్‌గా ఉండాలని సూచించారు. వివిధ కేడర్‌ల్లో గతంలో పని చేసిన వారంతా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం-అభివృద్ధితో చేసింది చెప్పుకుంటూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారని చెప్పారు. జగనన్న ఆశయాలు నెరవేర్చడంలో సోషల్ మీడియా ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజేశ్వరి, జిల్లా కో కన్వీనర్ యరమల మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సందిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కురిచేడు, దర్శి, దొనకొండ, తాళ్లూరు, మండలాల సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్‌కుమార్, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఒంటేరు మల్లికార్జున్ యాదవ్, షేక్ మౌలాలీ, నుసుం నాగిరెడ్డి, గొంది నరేంద్రారెడ్డి, పసుపులేటి సురేష్, కురిచేడు మండల కన్వీనర్ యన్నాబత్తుని వెంకట సుబ్బయ్య, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మేకల కృష్ణారెడ్డి, దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల

**దర్శి:** పట్టణంలోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల మహోత్సవం వైభవంగా జరిగింది. ఆంజనేయస్వామి వారికి లక్ష తమలార్చన, రుద్రాభిషేకం, అష్టోత్తర శత నామావళి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా పలువురు అన్నదానాలు, అల్పాహారాలు, పానకం వంటి సీతల పానీయాలు పంపిణీ చేశారు.

**ప్రత్యేక పూజలు చేసిన బూచేపల్లి కుటుంబం**

ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి బూచేపల్లి నందినీలు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారికి పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తూము రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో స్నేహితులతో కలిసి ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించి అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు.



ప్రత్యేక పూజల్లో బూచేపల్లి కుటుంబం

# వైఎస్సార్ సీపీలోకి ఎస్టీ నాయకులు



కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు

**అర్ధవీడు (కంభం):** మండలంలోని పెద్దకందుకూరులో సోమవారం రాత్రి గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మోడ ఆవులనాయక్, మోడ చంద్రనాయక్ ఆధ్వర్యంలో పలు ఎస్టీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# సీఎం జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి



ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి చంద్రశేఖర్

- తాటిపర్తి చంద్రశేఖర్

**యర్రగొండపాలెం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని వాదంపల్లెలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి తద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులను తమ ఇంటి వద్దకు పంపారని పేర్కొన్నారు. సచివాలయాలనికి రూ.20 లక్షలు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారని చెప్పారు. తమ ప్రభుత్వ కాలంలో మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండని ధైర్యంగా చెప్పిన వ్యక్తి జగనన్నే నని పేర్కొన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ చేస్తున్నామని, మా ఇద్దరిని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు దీవించాలని ఆయన కోరారు. సర్పంచ్ పద్మజ శ్రీనివాస్, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, కందూరి గురుప్రసాద్, పెద్దకాపు వెంకటరెడ్డి, బి.బాలచెన్నయ్య, గంగయ్య, రాజయ్య, చెంచయ్య, లింగమయ్య, చౌలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ ప్రచార రథాన్ని ప్రారంభించిన తాటిపర్తి

**యర్రగొండపాలెం:** వైఎస్సార్ సీపీ ప్రచార రథాన్ని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల ప్రజలను కలుసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలను ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, యేర్వ చలమారెడ్డి, త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబుల రెడ్డి, ఎస్.పోలిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు సయ్యద్ జబీవుల్లా, ఎల్లారెడ్డి, ఎల్లేష్ యాదవ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాల గురవయ్య, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, పెద్దకాపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న తాటిపర్తి

## సీఎం జగన్ వెంటే యాదవులు

**యర్రగొండపాలెం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని, ముఖ్యంగా రాజకీయ రంగంలో ఆయన పెద్దపీట వేశారని ఆ సామాజిక వర్గ నాయకులు ఎం.బాలగురవయ్య, గుమ్మా ఎల్లేష్ యాదవ్, మేకల గురవయ్య, ఒంటేరు నాగేశ్వరరావు, పంది గంగరాజు, గడ్డం సుబ్బయ్య, తోకల ఆవులయ్య, ఉప్పరపు అంజి, తెల్లమేకల కాశయ్య అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చట్టసభల్లో యాదవ సామాజిక వర్గానికి గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని, ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టికెట్‌లు కేటాయించడంతో పాటు తన క్యాబినెట్‌లో స్థానం కల్పించారని పేర్కొన్నారు. నవరత్నాల పథకాలతో పాటు నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచారని, ఆయా పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టి తమ పిల్లలకు ఉన్నత చదువులు చదివేందుకు బాటలు వేశారని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన నాయకులు



బొంతల లక్ష్మణ స్వామికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి



కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీపీ సమక్షంలో పార్టీలో చేరిన కో ఆప్షన్ మెంబర్ బషీర్

**బేస్తవారిపేట:** బేస్తవారిపేటకు చెందిన ఇద్దరు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం టీడీపీలోకి చేరారు. సోమవారం వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డిలు పార్టీ మారిన వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి, కో ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్‌లతో చర్చించారు. పార్టీ మాకు ఎటువంటి అన్యాయం చేయలేదని, ఆవేశంలో టీడీపీలోకి వెళ్లామని తెలిపారు. పార్టీ మారిన లక్ష్మణస్వామి, బషీర్, శేగు గంగాధర్, బండల మౌలాలీ, పాలబత్తుని శ్రీనివాసులకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా సొంతగూటిలోకి ఆహ్వానించారు. బేస్తవారిపేటలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, పార్టీ సానుభూతిపరులు, ఆర్య వైశ్య సంఘ నాయకులను కలిశారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజా మీయా, గుంటి చిరంజీవి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.ఈశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ పాల్గొన్నారు.

## రూ.1.46 లక్షలు సీజ్

**ముండ్లమూరు:** మండలంలోని శంకరాపురం చెక్ పోస్టు వద్ద సోమవారం చేపట్టిన సోదాల్లో రూ.1.46 లక్షల నగదు సీజ్ చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంపీఎస్ లోకేశ్వరరావు తెలిపారు. చెక్‌పోస్టు వద్ద సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా నరసరావుపేట నుంచి దర్శి వెళ్తున్న కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును గుర్తించినట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదును జిల్లా ట్రెజరీలో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## పేదలపై ఎందుకంత కక్ష చంద్రబాబు?

**దర్శి:** పేదల పాలిట రాబందులా తయారైన చంద్రబాబూ.. ఎందుకు వారిపై కక్ష సాధిస్తున్నావని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేవప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమం కోస జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను అడుగడుగునా అడ్డుకున్న చంద్రబాబును పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు క్షమించరన్నారు. జగనన్న ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం సహించలేని చంద్రబాబు అడుగడుగునా కోర్టులో కేసులు వేయించాడన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, డప్పు కళాకారులు, చెప్పుల వృత్తిదారులు, కిడ్నీ వ్యాధి బాధితులకు వలంటీర్ల ద్వారా పింఛన్‌లు పంపిణీ చేయడానికి వీల్లేదని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛన్ పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించడం 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుకు తగదన్నారు. జగనన్న పాస్టర్‌లకు గౌరవ వేతనం ఇవ్వడం చంద్రబాబు జీర్ణించుకోలేక పలుసార్లు తన అక్కసు వెళ్లగక్కారన్నారు. దళితులు ,క్రైస్తవులు, పాస్టర్‌ల పట్ల వ్యతిరేకంగా ధోరణితో ఉన్న చంద్రబాబును ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమై చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. జగనన్న సామాన్య కార్యకర్తలకు, పేద దళితులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇవ్వడాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నాడన్నారు. సింగనమల వైఎస్సార్ సీపీ అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ అంటూ హేళనగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. 2024 ఎన్నికల్లో టీడీపీని ఓడించడానికి ప్రజలందరూ సిద్ధగా ఉన్నారని దేవప్రసాద్ స్పష్టం చేశారు.

## సీఎం జగన్ పాలనలో ఇంటివద్దకే సేవలు

**మార్కాపురం:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు అందాయని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య పేర్కొన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని 7వ వార్డులో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. మే 13న సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు సిరాజ్, కొత్త కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, పార్టీ నాయకులు ఉత్తమ్, రంగయ్య, నెహ్రూ యువకేంద్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేపీ కుటుంబం కార్యకర్తలకు అండగా ఉంటుంది

**బేస్తవారిపేట:** వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో బేస్తవారిపేట పంచాయతీలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఉన్నా ఫోన్ చేయాలన్నారు. కేపీ కుటుంబం 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉందని, పార్టీ క్యాడర్‌ను గుండెల్లో పెట్టుకుంటామన్నారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి గుప్తా, మండల ఉపాధ్యక్షుడు ఖాజామీయా, గుంటి స్వప్న, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, వార్డ్ మెంబర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్‌గా శ్రీనివాసులు

**మార్కాపురం:** మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్‌గా జీవీ శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ విజయనగరానికి బదిలీ కాగా చెన్నైలో పనిచేస్తున్న జీవీ శ్రీనివాసులు బదిలీపై మార్కాపురానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం పోస్టల్ పరిధిలోని మార్కాపురం, పొదిలి, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు తదితర పోస్టాఫీసుల పరిధిలోని వినియోగదారులకు మంచి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సిబ్బంది అభినందించారు.

## మాలమహానాడుకు మండల కమిటీలు

**బేస్తవారిపేట:** స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ సమీపంలోని ఎస్సీ కాలనీలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా చెన్నయ్య ఆధ్వర్యంలో మండల కమిటీలను సోమవారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా జి.నాగరాజు, బేస్తవారిపేట మండల అధ్యక్షుడిగా దార్ల బాబు, కంభం మండల ఉపాధ్యక్షుడిగా బ్రైళ్ల చార్లెస్, వికలాంగుల విభాగం మండల అధ్యక్షుడిగా ఎంపీ వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్షుడిగా ఎల్.ప్రభాకర్, బేస్తవారిపేట మండలం మహిళా అధ్యక్షురాలిగా ఎం.దానమ్మ, ఉపాధ్యక్షురాలిగా ఎం.మంజులను నియమించారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య అందజేశారు. సీనియర్ నాయకుడు గుల్లా చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

**కొనకనమిట్ల:** వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వెలుగొండ క్షేత్రంలో రాష్ట్రస్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. తొలుత రెండు పాలపండ్ల సైజు ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ తిరుపతిరెడ్డి, మేకలవారిపల్లి రెడ్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎడ్ల పోటీలను తిలకించటానికి రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రకాశం, గుంటూరు, కడప జిల్లాల నుంచి మొత్తం 8 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఎడ్ల పందేలకు వ్యాఖ్యాతలుగా, రిఫరీలుగా వెంటరామిరెడ్డి, ఎల్ఐసీ వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి వ్యవహరించారు. ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి పలువురు వక్తలు మాట్లాడుతూ వెలుగొండ స్వామి తిరునాళ్లలో రాష్ట్రస్థాయిలో ఎడ్లబలప్రదర్శన పోటీలు ఇప్పటికి 17 సార్లు మేకలవారిపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎడ్లపందేలను తిలకించటానికి వచ్చిన ప్రజలకు తిరునాళ్లలో అన్నదాన సత్రాల్లో భోజన వసతి సమకూర్చారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి గడువు పెంపు

**త్రిపురాంతకం:** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు. గణపవరం గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతులతో పాటు జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.